కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్, వెస్ట్ బెంగాల్

వర్సెస్

1953
ఏప్రిల్, 17

హెచ్.హిల్జీ

(పతంజలి శాస్త్రి, ప్రధాన న్యాయమూర్తి. ముఖర్జియా, ఎస్.ఆర్.దాస్ మరియు గులామ్ హాసన్, న్యాయమూర్తులు.)

ఇండియన్ ఇన్ కమ్ టాక్స్ యాక్ట్ ( XI/1992), ఎస్.10(2)(ఎక్స్.వి.) – వాణిజ్య వ్యయము చేసే వ్యాపారవేత్త చేసిన ఖర్చులు , అక్రమ నిల్వ మరియు అక్రమ లాభార్జన (హోర్డింగ్ మరియు పోఫిటీరింగ్) చట్టం క్రింద క్రిమినల్ చర్యలను సమర్ధించుకొనుట – నిజ నిర్ధారణ – ముగింపు ఎప్పుడు.

అసమంజసమైన ధరపై సరకులను అమ్ముతున్న ఆరోపణపై , అక్రమ నిల్వ మరియు అక్రమ లాభార్జన ఆర్డినెన్స్ సెక్షన్ 13 కింద , వ్యాపారం నిర్వహించిన ప్రతివాదిపై అభియోగం మోపబడింది. చివరికి అతను నిర్దోషిగా ప్రకటించబడ్డాడు మరియు తదుపరి సంవత్సరానికి తన ఆదాయ మదింపులో "కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం మాత్రమే ప్రత్యేకించి ఖర్చుపెట్టిన వ్యయమును" ఆదాయపన్ను చట్టం , సెక్షన్ 10(2)( xv) ప్రకారం తన ఆదాయంనుండి , తాను ఆరోపణ ఎదుర్కొడానికి ఖర్చు పెట్టిన రూ.10 ,895-00 మినహాయించాలని కోరెను. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కల్గుతుందనుటకు ఏ సాక్ష్యము లేనప్పుడు, అతనిపై జరిమానా విధించే అవకాశం వుంటుంది. జరిమానానుండి తనని తను కాపాడుకొను లక్ష్యము , మంచి వ్యాపారిగా ప్రతివాది పేరును నిలబెట్టుకోడానికి ముఖ్యంగా రక్షణ యొక్క ప్రయోజనంతో, తప్పించుకోలేనట్లుగా కల్సిపోయి వుందని అతని సరుకు తక్కువ అమ్మకంనుండి కాపాడ్డానికి , దానిని ఉపేక్షించవచ్చునియు, అందువలన, సెక్షన్ 10(2)(xv) ప్రకారం క్లెయిము ఆమోదించదగినదని అప్పీలేట్ ట్రిబ్యునల్ అభిప్రాయపడినది. హై కోర్టుకు సూచించగా , ట్రిబ్యునల్ యొక్క పరిశీలన వాస్తవమనియూ మరియు కట్టుబడి వుందని తీర్మానించేను . తదుపరి అప్పీలుపై: i) ట్రిబ్యునల్ యొక్క పరిశీలన వాస్తవానికి చెందదనీ మరియు సూచనకు నిర్ణయాత్మకమైనది కాదనియు ; ii) ట్రిబ్యునల్ యొక్క పరిశీలన , జైలుశిక్షగా ముగియగల

అవకాశాన్ని తన యొక్క తిరస్కరణవలన దుర్వినియోగం చేయబడిందనియు ; మరియు అందువలన అతని జైలు శిక్షగా ఫలించగల అభియోగాన్ని నిరూపించే బాధ్యతను ఆదాయపన్ను అధికారులపై వేయడం; మరియు అందువలన కోర్టుపై బాధ్యత ఉండదనియు ; iii) ఏ విధంగానైనా "నిర్ధారించిన వ్యయం, లేక వ్యాపారం ప్రయోజనాలకొరకు ప్రత్యేకించి మరియు మొత్తం" గా చట్టం సెక్షన్ 10(2)(xv) క్రింద వ్యయములు లోబడినవని చెప్పలేమని నిర్ణయించబడింది.

వ్యాపారం నిర్వహించే క్రమంలో సివిల్ వివాదములకు సంబంధించిన న్యాయపరమైన ఖర్చులు వేరే విషయంపై ఆధారపడివుంటాయి, అటువంటి సందర్భములో, జరిగిందని పేర్కొనుచున్న వ్యయముల, ప్రాథమిక లేక ద్వితీయ ప్రయోజనం గురించి చేసినవా అనే ప్రశ్న తలెత్తేదు;

సెక్షన్ 10(2) (xv) క్రింద అట్టి వ్యయముల మినహాయింపు, న్యాయ చర్యలయొక్క స్వభావము మరియు ప్రయోజనంపై ఆధారపడి ఉండాలి మరియు దాని అంతిమ ఫలితంపై కాదు మరియు, సెక్షన్ 10(2) (xv) ప్రయోజనంకోసం విజయవంతమైన లేక విఫలమైన వ్యాజ్యములమధ్య ప్రత్యేకతను విడమర్చలేము.

**కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్ వర్సెస్ మహారాజాధిరాజ్ ఆఫ్ దర్భంగా [(1942) ఎల్ ఆర్ 69 ఐ ఏ 15] న్యాయమూర్తులు.అద్వానీ వర్సెస్ కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్ [(1950) 18 ఐ.టి.ఆర్.557]**కు సూచించారు. విబేధం చూపారు.

సివిల్ అప్పీలు అధికార పరిధి: సివిల్ అప్పీలు నెం.75/1952

ఇన్ కమ్ టాక్స్ రిఫరెన్స్ నెం.46/1950 లో కలకత్తా హై కోర్టు ఆఫ్ జుడికేచర్ (హరీశ్ సి.జె. మరియు బెనర్జీ న్యాయమూర్తి.) 16, జనవరి, 1951 తేదీ నాటి తీర్పు మరియు ఉత్తర్వునుండి అప్పీలు దాఖలైనది.

సి.కె.దఫ్తారీ భారత సోలిటిసిటర్ జనరల్ (ఆయనతో సహా జి.ఎన్.జోషీ)
అప్పీలుదారుల తరపున

ఎన్.సి.చటర్జీ (ఆయనతో సహా పి.కె.సేన్ గుప్తా) ప్రతివాదుల తరపున

17 వ ఏప్రిల్, 1953 కోర్టు తీర్పును పతంజలి శాస్త్రి, ప్రధాన న్యాయమూర్తి. వెలువరించిరి.

1922 , ఇండియన్ ఇన్ కమ్ టాక్స్ చట్టం సెక్షన్ 66-ఏ క్రింద (ఇకముందు చట్టంగా పిలువబడు) సూచనను, కలకత్తా హై కోర్టు తీర్పునుండి వచ్చిన ఈ అప్పీలులో ప్రస్తుత ప్రతివాదులకు అనుకూలంగా తీర్మానించబడేను.

ప్రతివాది , బెంగాల్ పాటరీస్ లిమిటెడ్ యొక్క అమ్మకం ఏజెంటుగా వ్యాపారం నిర్వహిస్తారు. అక్రమ నిలువ మరియు అక్రమ లాభార్జన ఆర్డినెన్సు , 1943 (ఆర్డినేన్సు నెం. xxxv), 1943) సెక్షన్ లోని 13 కింద , సెక్షన్ 6 నిబంధనల ఉల్లంఘనలో సముచితమైన ధరలకన్నా ఎక్కువ ధరకు సరకులు అమ్ముతున్న ఆరోపణ పై విచారణ చేయబడెను. ఆగస్టు , 1944 కు ముందు విచారణ ప్రారంభించబడినప్పుడు, ప్రతివాదియొక్క వ్యాపార పరిసరాలు సోడా చేశారు మరియు నిలువలో ఒక భాగాన్ని స్వాధీనం చేసుకొని తీసుకుపోబడినవి. రూ.10 ,895/- ఖర్చు పెట్టి ప్రతివాది కేసును ఎదుర్కొన్నారు మరియు 16-02-1945 లో విచారణ ముగిసిన తర్వాత , నిరపరాధిగా నిరూపించబడెను; 1945-46 సంవత్సర ఇన్ కమ్ టాక్స్ మదింపులో చట్టంలోని , ( xv) సెక్షన్(1)(2) ప్రకారం, తన వ్యాపార లాభాల్లో సదరు రూ.10 ,895 ల మినహాయింపును ప్రతివాది క్లెయిము చేశాడు. ఇన్ కమ్ టాక్స్ అధికారి క్లయిమును తిరస్కరించాడు కానీ అప్పీలేట్ అసిస్టెంట్ కమీషనరు దానిని ఆమోదించారు. అతని తీర్పును , అప్పీలేట్ ట్రిబ్యునల్ , కలకత్తా బెంచి ధ్రువపర్చారు. ఆ తర్వాత , పశ్చిమ బెంగాల్ , ఇన్ కమ్ టాక్స్ కమీషనరు , ఏక్టులోని సెక్షన్ 66-ఏ ప్రకారం హై కోర్టు నిర్ణయంకోసం ఒక కేసును సూచించాలని ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేసుకున్నారు మరియు దాని నిర్ణయంకోసం ఈ క్రింది ప్రశ్నను ఈ కోర్టుకు సూచించింది:

ఈ కేసు యొక్క పరిస్థితులలో , ఇండియన్ ఇన్ కమ్ టాక్స్ చట్టం , సెక్షన్ (2)( xv) ఉద్దేశించినట్లుగా, క్రిమినల్ చర్యలను ఎదుర్కోడంలో , వ్యాపార ప్రయోజనంకోసం , మొత్తంగా మరియు ప్రత్యేకించి నిర్దేశించిన వ్యయము లేక వెచ్చించిన , రూ.10,895/- వ్యయంచేయబడిందన్న ట్రిబ్యునల్ నిర్ణయము సరైనదేనా?

ఇన్ కమ్ టాక్స్ అధికారి వేసిన అప్పీలును కొట్టివేస్తూ ట్రిబ్యునల్ ఇట్లు గమనించింది:

“ఇలాంటి కేసులు శిక్ష , జైలుతో ముగుస్తాయని రుజువు చేయడానికి ఏ ఆధారాలు లేవని సూటిగా చెప్పవచ్చును, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కల్గించే ప్రశ్నకాబట్టి మేము పరిగణించము ... ఏది ఏమైనప్పటికీ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగే అవకాశం వుందను ఏ ప్రత్యేక కేసులోను ఏ ఆధారాలు లేనప్పుడు, మేము చెప్పేదేమంటే, శిక్ష విధింపుకు అవకాశం వుందనీ, అందులో ప్రతివాదిపై జరిమానా

విధింపబడవచ్చును. నిస్సందేహంగా, జరిమానానుండి తనని తాను కాపాడుకోవడానికి , ఏదైనా ఒక అంశము ఉండి ఉంటే వుండొచ్చు , కానీ అది రక్షణకోసం ప్రధాన ఉద్దేశంతో విడదీయరానట్లుగా మిళితమై వుందంటే ఆ చిన్న అంశమును విస్మరించడానికి మేము సిద్ధంగా వున్నాము. మా అభిప్రాయంలో ఈ రక్షణ ఒక మంచి వ్యాపారవేత్తగా తన పేరు నిలబెట్టుకోడానికి మరియు ప్రతివాది విధించిన ధరలు అసమంజసమని కోర్టు కనుక నిర్ణయిస్తే తన స్టాక్ తక్కువ అమ్మకంనుండి కాపాడుకోవడానికని మా అభిప్రాయము.

సూచనపై , హరీశ్ , ప్రధాన న్యాయమూర్తి. ఉత్తర్వులో (ఆయనతో బెనర్జీ న్యాయమూర్తి.ఏకీభవించారు) ఇలా వ్యాఖ్యానించారు:

"వ్యాపారంలో లేక వృత్తిపరమైన వ్యక్తి పేరును కాపాడుకోవడానికి సమర్థించబడే ప్రతీ క్రిమినల్ న్యాయచర్యలలో , జరిమానాకు లేక జైలుశిక్షకు అవకాశముంటుందనే భయం ఎప్పుడూ ఉండాలి. అయితే ఇది విడదీయరాని విధంగా మిళితం చేయబడిందని ట్రిబ్యునల్ ఎత్తిచూపింది. వ్యాపారం యొక్క మంచిపేరుయొక్క రక్షణ క్రిమినల్ న్యాయచర్యలలో ఖర్చు చేసిన డబ్బును కేవలం మరియు ప్రత్యేకంగా వ్యాపారంకోసం ఖర్చు చేసినట్లుగా స్పష్టంగా కనుగొనవచ్చును. ఈ కనుగొనడం అనేది వాస్తవాన్ని కనుగొనడమే మరియు మామీద కట్టుబడివుంటుంది"

న్యాయమూర్తులు , బొంబాయి హై కోర్టు – **జె.బి.అద్వానీ వర్సెస్ కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్ (1950) 8 I.T.R. 557** తీర్పును ప్రస్తావించారు . అటువంటి సందర్భాలలో వర్తించే విధంగా ప్రతివాది అక్కడ నిర్దేశించిన రెండు పరీక్షలను సంతృప్తిపర్చారని నిర్ధారించారు. సాధారణ వ్యాపార క్రమంలో జరిగిన ఒక లావాదేవీకి సంబంధించి అతనిపై అభియోగం మోపారు. ఒక వ్యాపారి హోదాలో అభియోగం మోపబడింది. "ఈ రెండు పరీక్షలు సంతృప్తి చెంది మరియు , న్యాయం జరిగినదని మొదటి లక్ష్యంగా , వ్యాపారంయొక్క మంచిపేరును కాపాడుకోవటమని కోర్టు కనుక నిర్ధారణకు వచ్చినట్లయితే, అప్పుడు వ్యయం , పూర్తిగా మరియు ప్రత్యేకించి వ్యాపార ప్రయోజనాలకు మాత్రమే అని చెప్పవచ్చును." న్యాయమూర్తులు ఆ ప్రకారంగా వారికి సూచించిన ప్రశ్నకు సానుకూలంగా సమాధానం ఇచ్చారు. ఏది ఏమైనా , చట్టంలోని సెక్షన్ 66 ఎ (2) కింద అప్పీలు చేయడానికి ఈ కేసు తగినదని, వారు ధృవీకరణ పత్రాన్ని మంజూరు చేశారు.

సూచించబడిన ట్రిబ్యునల్ యొక్క నివేదిక , ఒక వాస్తవ నివేదికగా కోర్టు కట్టుబడివుందని మరియు సూచనకు నిర్ణయాత్మకమని మేము అంగీకరించలేము. ప్రతివాదిని దోషిగాను , జైలు శిక్షను

క్రిమినల్ న్యాయచర్యలుగా ముగిసే అవకాశమును పరిగణించుటలో ట్రిబ్యునల్ యొక్క నిరాకరణ , నివేదికను బలహీనపర్చింది. పేర్కొన్నట్లుగా , సెక్షన్ 13 క్రింద ప్రతివాది ప్రాసిక్యూట్ చేయబడ్డాడు సెక్షన్ 13 ఈ విధముగా వుంది. ఈ ఆర్డినెన్స్ యొక్క నిబంధనలు ఎవరు ఉల్లంఘిస్తే వారు , 5 సంవత్సరాలవరకు ఉండగల జైలుశిక్ష లేక జరిమానా లేక రెండింటితో శిక్షింపబడుదురు." ప్రతివాది సెక్షన్ 6 యొక్క ఉల్లంఘన చేసినట్లు అభియోగం మోపబడ్డాడు , అది సబ్ సెక్షన్ (1) ద్వారా ఒక వ్యాపారి లేదా ఉత్పత్తిదారుడిద్వారా , అసమంజసమైన వెలకు ఒక సరకును అమ్మకమును నిషేధిస్తుంది మరియు "అసమంజసమైన అమ్మకాన్ని సబ్-సెక్షన్ (2) నిర్వచిస్తుంది. ఆర్డినెన్స్ యొక్క రూపకర్తలు ఈ నేరాన్ని దాని సంఘవిద్రోహ స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక నిరోధక శిక్షకు పిలుపునిచ్చినట్లు కనిపిస్తుంది మరియు అటువంటి సందర్భాలలో నేరారోపణను రుజువుచేయడం ఆదాయపన్ను అధికారులకు సూచించడం పనికిమాలిన పని , ఫలితంగా జైలుశిక్షకు రుజువులేనట్లయితే గరిష్టంగా నేరారోపణ మరియు జరిమానాకు మాత్రమే అవకాశం ఉంది" ఏ నేరారోపణ మరియు జరిమానా అవకాశం కూడా రక్షణయొక్క ప్రధాన ఉద్దేశంలో విడదీయరానంతగా మిళితం చేయబడి , దానిని విస్మరించవచ్చును అను వ్యాఖ్యను మనం అభినందించలేము. ఆర్డినెన్స్ క్రింద న్యాయ చర్యలలో ఉండు ప్రమాదమునకు సంబంధించిన తీవ్రమైన, దురభిప్రాయం కారణంగా ఈ తర్కముపై (రీజనింగ్) వచ్చిన నిర్ణయమును బలహీనపర్చినది; ఈ సూచనను వ్యవహరించుటలో అది కోర్టుకు కట్టుబడివున్నట్లుగా పరిగణించబడదు. హైకోర్టు గ్రహించినట్లుగా , ప్రతి క్రిమినల్ ప్రాసిక్యూషన్లో , వ్యాపారం లేదా వృత్తిపరమైన వ్యక్తియొక్క మంచి పేరును రక్షించడానికి ఈ విషయం సమర్ధించబడినట్లయితే , జరిమానా లేదా జైలు శిక్ష అనే భయం ఎప్పుడూ ఉండాలి. అది సాధారణంగా ఏ కోర్టుకైనా కష్టంగా వుంటుంది. రక్షణకోసం చేసిన ఖర్చులు , ఆరోపిత వ్యక్తియొక్క 'వ్యక్తిగతఖర్చులు" గా పరిగణింపబడనప్పటికీ "పూర్తిగా మరియు ప్రత్యేకంగా వ్యాపార ప్రయోజనాల కోసం వెచ్చించిన లేదా ఖర్చు చేసిన వ్యయం" అని చెప్పవచ్చును. తన వ్యాపారం లేదా వృత్తిపరమైన కార్యకలాపాల వల్ల ఉత్పన్నమయ్యే క్రిమినల్ న్యాయచర్యలలోను సమర్ధించడంలో వ్యాపారాన్ని లేదా వృత్తిలో వున్న వ్యక్తి చేసిన ఖర్చులు ఇన్ కమ్ టాక్స్ ప్రయోజనంకోసం లాభాలు మరియు లాభాల అంచనాల మదింపులో తగ్గింపు అనుమతి గురించి పుస్తకాలలో ఒక్క కేసుకూడా కనుగొనలేకపోయానని ప్రతివాది తరపు న్యాయవాది స్పష్టంగా అంగీకరించాడు.

వాదనల సందర్భంలో , వ్యాపారమునకు సంబంధించి , సివిల్ వ్యాజ్యములో ఖర్చు పెట్టిన కేసుకు సంబంధించు వ్యయము , లాభాల గణనలో తగ్గింపును అనుమతించిన అనేక కేసులను ప్రస్తావించారు. ఉదాహరణ: **కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్ వర్సెస్ మహారాజాధిరాజ్ ఆఫ్ దర్భంగా (1) (1942) ఎల్.ఆర్.69 ఐ.ఎ.15** లో సంస్థకు ఆర్థిక సహాయం చేయడానికి , కుట్రతో , తప్పుగా సూచించడం మరియు ఒపందాన్ని ఉల్లంఘన చేసినందుకు తీసుకురాబడిన చర్యను సమర్థించడంలో, న్యాయపరమైన వ్యయాన్ని వ్యాపార వ్యయంగా అనుమతించబడతాయని ప్రైవీ కౌన్సిల్ పేర్కొన్నది. ఆ తరగతికిచెందు కేసులో , న్యాయపరమైన ఖర్చులు ఏ ప్రాధమిక లేదా ద్వితీయ ప్రయోజనంకోసం ఖర్చు చేయబడ్డాయను ప్రశ్న తలెత్తదు. క్రిమినల్ ప్రాసిక్యూషన్ విషయంలో , సాధ్యమైన నేరారోపణ మరియు నిర్దేశిత జరిమానానుండి నిందితుని కాపాడే ప్రయోజనంనుండి , రక్షణనుండి సులభంగా వేరుచేయలేము. ఒక విజయవంతమైన మరియు విఫలమైన రక్షణకొరకు న్యాయపరమైన ఖర్చులు మధ్య వ్యత్యాసాన్ని చూసిన **బొంబాయి [1950] 18 ఐ.టి.ఆర్.557** కేసులో లో దృఢంగా వుందని ప్రస్తుతం సలహా ఇవ్వబడినట్లుగా మేము సంతృప్తి చెందలేదు. వ్యాపార రీత్యా గణింపులో వున్న లాభాలు, సెక్షన్ 10(2)( xv) కింద అటువంటి న్యాయవ్యయములయొక్క మినహాయింపు , న్యాయప్రక్రియయొక్క స్వభావము మరియు ప్రయోజనముపై ఆధారపడి ఉండాలి , అన్యాయ చర్యల తుది ఫలితమువలన ప్రభావితం చేయబడకూడదు. ఇన్ కమ్ టాక్స్ యొక్క మదింపులు ప్రతి సంవత్సరం చేయవల్సివుంటుంది , అనేక కోర్టులగుండా వెళ్ళే చట్టపరమైన చర్యల తుది ఫలితం ప్రకటించబడువరకు నిలుపదల చేయబడదు.

సూచించిన కారణాలవలన , మేము అప్పీలును అనుమతిస్తాము మరియు సూచించబడిన ప్రశ్నకు ప్రతికూల సమాధానం ఇస్తాము. అప్పీలుదారు ఇక్కడ మరియు దిగువ కోర్టులో అతని ఖర్చులకు అర్హులు.

అప్పీలు అనుమతించబడింది.

అప్పీలుదారుకు ఏజెంటు: జి.బి.రాజాధ్యక్ష

ప్రతివాది ఏజెంటు: ఎస్.సి.బెనర్జీ